www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 10 డిసెంబర్ 2023

5

చిత్తూరు

శ్రీవారి సేవలో లాలూ ప్రసాద్ యాదవ్

ప్రజాశక్తి- తిరుమల: రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షులు మాజీ బీహార్ ముఖ్యమంత్రి యాదవ్ తిరుమల శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శనఏర్పాట్లు చేశారు. అనంతరం లాలూ ప్రసాద్ యాదవ్ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ వెంట కుమారుడు తేజస్వి యాదవ్ ఉన్నారు.

ఏనుగుల బీభత్సం

- అరటి తోటలు ధ్వంసం..!
- అటవీ ప్రాంత ప్రజలను హడలెత్తిస్తున్న ఒంటరి ఏనుగు
- నెల రోజులకు పైగా పంటలపై వరుస దాడులు
- గ్రామాల్లో నిత్యకత్య మవుతున్న వైనం
- శాశ్వత పరిష్కారం చూపని ప్రభుత్వం

ఏనుగుల దాడిలో ధ్వంసమైన అరటి తోట

ప్రజాశక్తి- రామకుప్పం

మండల పరిధిలోని ఎస్.గొల్లపల్లి గ్రామ అటవీ శివార్లలో రైతులు పండించిన అరటి తోటలపై ఒంటరి ఏనుగు బీభత్సం సష్టించింది. శుక్రవారం రాత్రి గ్రామ సమీపంలో ఉన్న మురుగేష్, రవి, బాబులకు చెందిన అరటి తోటను తిన్నంత తిని, తొక్కి, నాశనం చేయడమే కాక వ్యవసాయ పరికరాలు కూడా చిందరవందర చేసింది. అప్పులు చేసి పంటలు సాగు చేస్తుంటే ఏనుగులు వచ్చి బీభత్సం సష్టిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వేకువ జామున సోలార్ ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసి ననియాల పర్యాటక కేంద్రంలోని శిక్షణా ఏనుగులపై దాడి చేసి గాయపరిచిన మదపుటేనుగును మావటీలు టపాకాయలు పేల్చి అడవిలోకి తరిమడంతో రాత్రి పది గంటలకు ననియాల తాండా వద్ద పొలాల్లోకి వచ్చింది. రైతులు, గ్రామస్తులు, అటవీ సిబ్బంది సహకారంతో చప్పుళ్ళు చేసి తరిమారు. దీంతో అర్ధరాత్రి గొల్లపల్లి గ్రామ సమీపంలో పంటలపై విరుచుకుపడింది. గత నెలకు పైగా నిత్యం మండల అటవీ సరిహద్దు గ్రామాలపై ఏనుగుల దాడులు నిత్యకత్యంగా మారింది. చీకటి పడితే ఎప్పుడు, ఎక్కడ అడవి ఏనుగులు పొలాల్లోకి వచ్చిపడతాయోనాని ఈ ప్రాంత రైతులు హడలెత్తిపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో సోలార్ కంచె, కందకాలు తవ్వించినా వాటి వలన ఫలితం లేకపోయింది. వర్షాలు కారణంగా కందకాలు చదును కావడంతో ఏనుగులు యథేచ్ఛగా పంటల పైకి చొరబడుతున్నాయి. అటవీ అధికారులు చర్యలు తీసుకొని రైతులు పండిస్తున్న పంటల పైకి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. అదేవిధంగా తమకు నష్టమైన పంటకు పరిహారం అందించి.. గజదాడులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ఏనుగుల దాడిలో ధ్వంసమైన వరిని చూపుతున్న రైతు

పొలాలపై గజదాడులు

బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కడపనత్తం, గౌనితిమ్మేపల్లి పంచాయతీల పరిధిలోని పంట పొలాలపై ఏనుగుల గుంపు దాడి చేసి పంటను నాశనం చేశారు. గౌనితిమ్మేపల్లి చెందిన వెంకటేష్ వరి కుప్పను అలాగే జయరాంకు చెందిన వరి పంటను 25సెంట్లు పూర్తిగా తొక్కి ధ్వంసంచేసి చేశాయి. కడపనత్తం చెందిన షమీఉల్లాకు చెందిన టెంకాయ చెట్లు 15, మామిడి చెట్లు 10 విరిచి వేశాయి. దీని వలన రూ.1,50,000లు నష్టపోయినట్టు రైతులు ఆవేదనతో తెలిపారు. తరచూ ఈ విధంగా పంటలపై ఏనుగులు దాడి చేసి పంటలను నష్టం కలిగిస్తూనే ఉన్నాయని, పంట చేతికంది అప్పులు తీరుతాయన్న సమయంలో ఏనుగుల వలన నష్టం తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ ఏనుగులు పంటలు, గ్రామాలపై దాడులు చేస్తున్నా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవడంతోపాటు తమకు పంట నష్టాన్ని ప్రభుత్వం నుంచి ఇప్పించేలా చూడాలని కోరుతున్నారు.

పరిహారం ఎప్పటికో...

- తుపాన్‌తో నష్టపోయిన రైతులు
- అంచనాల్లో అధికారులు
- ఎదురుచూస్తున్న బాధితులు

ప్రజా'దృష్టి'

వర్షాలకు నీట మునిగిన వరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

మిచౌంగ్ తుపాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు.. మూడు రోజులపాటు తుపాను దాటికి జిల్లా వణికిపోయింది. ఎడతెరిపి లేని వర్షం దాటికి వరి, టమోటా, అరటి, పూల తోటలు, ఇతర ఉద్యానవన పంటలు నేలమట్టమయ్యాయి. తడిసిన పంటలను ఎలా కాపాడుకోవాలి, కాపాడుకోవాలి, నీరు చెరిన పొలాల్లో నీటిని ఎలా బయటకు తీసుకురావాలనే సూచనలకే వ్యవసాయశాఖ పరిమితమైంది. జిల్లాలోని నింద్ర, నగరి, కార్వేటినగరం, పిచ్చాటూరు మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా వరి రైతులు, ఉద్యాన పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం దాటికి లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటమునిగాయి. ఆవాసాలు కొల్పోయిన ప్రజలు పునరావస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. వర్షం తగ్గి మూడరోజులౌతున్నా పంట నష్టం అంచనా వేసి నివేదికలు ప్రభుత్వానికి పంపడంతో వ్యవసాయశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తుపాను దాటికి సర్వం కొల్పోయిన రైతులను ఆదుకోవడంలో అడుగడునా నిర్లక్ష్యం కనిపిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి తుపాను ప్రభావిత ప్రాంతం పర్యటన తిరుపతి జిల్లాకు మాత్రమే పరిమితం కావడం, పంట నష్టంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ముగ్గరు మంత్రులున్నా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతుల విషయంలో ఒక్కమాట మాట్లాడకపోవడం పట్ల జిల్లావ్యాప్తంగా రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రలోని ప్రజలకు నిత్యావసరాలు, భోజనం ప్రభుత్వం అందించేది. మిచౌంగ్ తుపాను నేపథ్యంలో బాధితులకు ఎక్కడా నిత్యావసరాలు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. గ్రామపంచాయతీల వారీగా ఆస్తి, పంటనష్టం అంచనాలు తహశీల్దార్ల సేకరించినా పరిహారం విషయంలో ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో బాధితులకు పరిహారం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. జిల్లాలో మిచౌంగ్ తుపాను పంటనష్టం అంచనా వేసి రైతులకు పరిహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దిశగా ప్రభుత్వం తుపాను బాధితులను ఆదుకోవాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఉద్యాన పంటలైన పూలతోటలు, మిరప, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దెబ్బతిన్నాయి. వీటి పరిహారం విషయం ప్రభుత్వం తేల్చాల్సి ఉంటుంది. జిల్లాలో అత్యధికంగా వరి సాగుచేస్తున్న రైతులు నష్టపోయారు. ఎకరం వరికి ఏ మేరకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందో వేచిచూడాలి.

కాళేశ్వరం తుగ్లక్ ప్రాజెక్ట్ : ఎమ్మెల్యే వివేక్

ప్రజాశక్తి- తిరుమల: తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వపాలన పోయి తెలంగాణ ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం వచ్చిందని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఇవాళ తిరుమల శ్రీవారి సుప్రభాత సేవలో ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మిషన్ భగీరథ విఫలమయిందని, లక్ష కోట్ల ఖర్చు పెట్టిన కాళేశ్వరం తుగ్లక్ ప్రాజెక్టునన్నారు. ఈప్రాజెక్టు వల్ల మూడు నియోజకవర్గాలు మునిగిపోతున్నాయన్నారు. ప్రజల సొమ్మును కేసీఆర్ దుర్వియోగం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో చాలా ప్రాజెక్టు వల్ల కాంట్రాక్టర్లను కేసీఆర్ ధనవంతులను చేశారన్నారు.దీనిపై శ్వేతపత్రం రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు మిగులు బడ్జెట్ లో ఉందని, ఇప్పుడు ఆరు లక్షల కోట్లు అప్పులలోకి వెళ్ళిందన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేత పత్రం తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

నాణ్యంగా శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ

వైభవోత్సవ మండపంలో పోటు సిబ్బందితో ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి- తిరుమల: నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావు లేకుండా దిట్టం మేరకు శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదాలు తయారు చేస్తున్నామని తిరుమల శ్రీవారి ఆలయ పోటులో పనిచేస్తున్న శ్రీవైష్ణవ బ్రాహ్మణులు స్పష్టం చేశారు. ఇటీవల డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో లడ్డూ నాణ్యతకు సంబంధించి పలువురు భక్తులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని టీటీడీ అధికారులు పోటు సిబ్బందితో తిరుమల వైభవోత్సవ మండపంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటులో పనిచేస్తున్న పలువురు శ్రీవైష్ణవ బ్రాహ్మణులు మాట్లాడుతూ తాము కొన్ని తరాలుగా పారంపర్యంగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పారు. లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి, శనగపిండి, చక్కెర ఎండు ద్రాక్ష, బాదం తదితర అన్ని దినుసులను దిట్టం ప్రకారం టీటీడీ అధికారులు అందిస్తున్నారని, వీటిని వినియోగించి నాణ్యంగా లడ్డూ ప్రసాదం తయారు చేస్తున్నామని వివరించారు. ఈ మేరకు లడ్డూ నాణ్యత తగ్గే అవకాశం లేదని చెప్పారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పోటు పేష్కార్ శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సత్వర స్వచ్ఛత న్యాయం జాతీయ లోక్‌అదాలత్ ద్వారా పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు పేర్కొన్నారు. శనివారం ఏస్టేట్‌లో ఉన్న జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్, మూడవ అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి, బార్ అధ్యక్షులు రాజేంద్రరెడ్డిలతో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్ ద్వారా సత్వర స్వచ్ఛత న్యాయం, సమాన న్యాయం, ఉచితంగా న్యాయం పొందవచ్చునని కక్షదారులందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కక్షదారుల కోర్టుల చుట్టూ తిరిగే అవసరం ఉండదని, సమయం, డబ్బు ఆధావుతుందని తెలిపారు. కక్షదారులు స్నేహపూర్వకంగా లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్‌లో చెక్‌బౌన్స్, మనీ రికవరీ సూట్లు, బ్యాంకు రుణాలు, బీమా, చిట్‌ఫండ్, కుటుంబ తగాదాలు, కార్మిక వివాదాలు, ఇతర సివిల్, క్రిమినల్, కాంపౌండబుల్ ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ మాట్లాడుతూ కేసులకు సంబంధించి కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కాలేని వారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైయే అవకాశం సుప్రీంకోర్టు కక్షదారులకు కల్పించిందని ఈ అవకాశాన్ని కక్షలదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాలు లేని గ్రామాలు తయారు చేయడమే లక్ష్యమని, జిల్లాలో లోక్ అదాలత్ ద్వారా సత్వర ఫలితాలను ప్రజలకు అందించుటకు కోసం కషి చేస్తున్నామన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులు రాజీ చేయడమే లక్ష్యంగా పోలీసు, రెవెన్యూ బ్యాంకులు, ప్రైవేట్ చిట్‌ఫండ్ కంపెనీలు, బీమా సంస్థలు అందరు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కువ కేసులు రాజీచేసి రాష్టంలోనే జిల్లాను మొదటి స్థానంలో నింపడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 13 మండలాల్లో 39 బెంచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని (జిల్లా కోర్టులో 8 బెంచ్‌లు) ద్వారా సుమారుగా వివిధ రకాల కేసులు రాజీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఏఎస్పీ సుధాకర్, డిఎస్పీ శ్రీనివాస్ మూర్తి. కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండో పోటీలో 'హార్వాడ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అండర్ 15 టైక్వాండో జాతీయస్థాయి ఓపెన్ ఫెస్టివ్ శనివారం బెంగుళూరులోని యశ్వంత్‌పూర్‌లోని జీసిఆర్ కన్వెక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈపోటీలకు చిత్తూరు నగరం రామ్‌నగర్ కాలనీలోని హార్వాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండీ 15 మంది టైక్వాండో శిక్షణ పొందిన విద్యార్థులు కోచ్ విజయ నేతృత్వంలో పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచారు. 8 గోల్డ్, 6 సిల్వర్, 1 బ్రాంజ్ పతకం సాధించారు. తమ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి టైక్వాండో ఉత్తమప్రతిభ కనబరచడం పట్ల హార్వాడ్ ఇంగ్లింగ్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు రాణించడం ఎంతో ఆనందగా ఉందని పేర్కొన్నారు.

పతకాలు సాధించిన స్కూల్ విద్యార్థులు

అడవిపల్లి ప్రాజెక్టు పనుల పరిశీలనకు

24న బస్సుయాత్ర

సదస్సులో మాట్లాడుతున్న వేదిక కన్వీనర్ చైతన్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అడవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలని కోరుతూ మన చిత్తూరు అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జివో హోంలో వేదిక అధ్యక్షులు విఆర్.కేశవులురెడ్డి అధ్యక్షతన శనివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో వేదిక కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస మూర్తి, కోశాధికారి అజ్మతుల్లా, వివిధ ప్రజాసంఘాల నాయకులు దాయారాం, రాజేంద్ర నాయుడు, భాస్కర్‌రెడ్డి, న్యాయవాది అజీజ్, సత్యం ప్రసాద్, మునస్వామి, ఉదయభాస్కర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనుల పరిశీలన కోసం ఈనెల 24న అడవిపల్లి ప్రాజెక్టు వరకు బస్సుయాత్ర చేపట్టాలని సదస్సులో తీర్మానం చేసినట్లు తెలిపారు. వేదిక అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ చిత్తూరు నగరవాసుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అడవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలని ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ వ్యక్తుల నుంచి తాగునీరు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. వేదిక కార్యదర్శి చైతన్య మాట్లాడుతూ అమత్ నిధులు నుండి అడవిపల్లి ప్రాజెక్టను నిర్మిస్తామని చిత్తూరు శాసనసభ సభ్యులు శ్రీనివాసులు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా చిత్తూరు నగర తాగునీటి సమస్య ఎక్కువ వేసిన గొంగళి అన్న చందంగా ఉందని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా శాశ్వత పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన అడవిపల్లి ప్రాజెక్టు మాత్రమే ఏకైక మార్గమని ప్రాజెక్టు కోసం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కలసి రావాలని కోరారు.

దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారా?: చింతా మోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్వో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఉండాల్సిన ఓటర్ల జాబితాను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎందుకు ఉంచారని, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారా అంటూ మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అనుమానాలు కలుగుతున్నాయని, తిరుపతిలో ఎక్కడా చోటు లేనట్టు పాపానాయుడు పేట వద్ద ఈవీఎంలను ఉంచడం సరికాదన్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలతో ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభావం ఉండబోతుందని చెప్పారు. తాను పెట్రో కెమికల్ మంత్రిగా పనిచేశానని, పాలిమర్స్ లాంటి సంస్థలను శ్రీ సిటీకి తీసుకురావడం దారుణం అన్నారు. పాలిమర్స్ బాధితులు ఇప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారని గుర్తు చేశారు. ఇటువంటి సంస్థల వల్ల విషవాయువులు బయటికి వస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, సంస్థ తరలింపుపై పునరాలోచించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, తేజోవతి, జావేద్ పాల్గొన్నారు.

వేడుకగా శ్రీసిటీ ఎమ్‌డి కుమార్తె రిసెప్షన్

హాజరైన రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

శ్రీసిటి ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కుమార్తె వివాహం, రిసెప్షన్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గురువారం రాత్రి చెన్నైలో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సతీమణి దుర్గా స్టాలిన్, మంత్రి రోజా, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమూరి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, కనుమూరి బాపిరాజు, శ్వేతా మాజీ చైర్మన్ భూమన్, మాజీ ఎంపీలు చింతామోహన్, కెవిపి రామచంద్రరావు, సిపిఐ నాయకులు నారాయణ, సినీ దర్శకులు రాఘవేంద్రరావు, సినీ నటి మంజు భార్గవి పాల్గొని నూతన వధూవరులు నిరీష, సాగర్ పంకజ్‌లను ఆశీర్వదించారు. శుక్రవారం రాత్రి సూళ్లూరుపేటలో రిసెప్షన్ జరిగింది. మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదిమూలం (సత్యవేడు), సంజీవయ్య (సూళూరుపేట), మధుసూదనరెడ్డి (శ్రీకాళహస్తి), వరప్రసాద్ (గూడూరు), మేకపాటి విక్రమ్ రెడ్డి (ఆత్మకూరు), కోరుముట్ల శ్రీనివాసులు (కోడూరు), సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఎస్వీబీసీ చైర్మన్ డా.సాయికష్ణ యాచేంద్ర హాజరయ్యారు.

శ్రీసిటీ ఎమ్‌డి రవీంద్ర సన్నారెడ్డి కుమార్తె వివాహ వేడుక

'టీడీపీతోనే అన్ని వర్గాలకు మేలు'

- మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: టీడీపీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దారికుంట, లింగాపురం, ముత్తుకూరు పంచాయతీలలో ఆయన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, చలపతి, రుద్ర మూర్తినాయుడు, విశ్వనాథరెడ్డి, వెంకటరమణ, రామచంద్ర, ప్రభాకర్, మోహన్‌నాయుడు, గిరిబాబు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

పలువురు పార్టీలో చేరిక

మాజీ మంత్రి అమర్నాథరెడ్డి బ్రాహ్మణపల్లిలో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గ్రామానికి చెందిన బసినికొండ వెంకటరమణారెడ్డి, వారి కుమారులు మధుసూదన్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, మునలయ్య, చంద్రశేఖర్ రెడ్డిలు టీడీపీలో చేరారు. వారికి మాజీ మంత్రి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.

'బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం'

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనె సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుంది , చేసేదే చెబుతుందని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని జీడీ నెల్లూరు నియోజకవర్గ కన్వీనర్ కలికిరి నారాయణ స్వామి అన్నారు. శనివారం ఎఐ సిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినోత్సవ సందర్భంగా జీడీ నెల్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లను పంచిపెట్టి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సుబ్బరాయులు, కన్నన్, వాసు, వీరమోహన్, గోపిగౌడు, సుధాకర్ పాల్గొన్నారు.

పుంగనూరు: కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరా సర్కిల్లో శనివారం జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు సబ్జాద్ భాష ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత్, 'మూన్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి గాంచిన డాక్టర్ మైలస్వామి అన్నాదొరై పాల్గొన్నారు. ఆయన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-1, మంగళయాన్ ప్రయోగించడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా పనిచేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఓటమి గురించి చింతించకుండా, ధైర్యంగా సవాళ్ళను ఎదుర్కోవడం వలన సంతృప్తికరమైన జీవితం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బిసి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు రేపటి సమాజానికి ప్రతీకలని, చదువుతోపాటు అన్ని అంశాలలో అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కళాశాల వైస్ ఛైర్మన్ సునీల్‌రాజు మాట్లాడుతూ ఇంజినీర్లు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని, విద్యార్థుల పరిశోధనలు దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఆర్ఈడి డైరక్టర్ డాక్టర్ కోదండరామయ్య, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వారం రోజులుగా తాగునీరు లేదు!

ప్రజాశక్తి-నాయుడుపేట:

నాయుడుపేట మండలం గొట్టిప్రోలు గ్రామ ప్రజలు వారం రోజులుగా తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. మిచాంగ్ తుపాన్ ప్రభావంతో గొట్టిప్రోలు పంచాయతీలో అనేక చోట్ల కరెంటు స్తంభాలు పడిపోవడంతో పాటు విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీంతో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి మోటార్లు సైతం నీటిలో మునిగిపోయాయి. ఈ కారణంగా తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. వీలైనంత త్వరగా మోటర్లు మరమ్మతులు చేయించి తాగునీరు అంది స్తామని సర్పంచ్ పరసా వెంకటరమణయ్య తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో తమ గ్రామంలో వెంటనే మరమ్మతులు చేపట్టి గ్రామం లో విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

బాధిత రైతులను ఆదుకోవాలి

తొట్టంబేడు: తుపాను బాధిత రైతులను ఆదు కోవాలని సంఘ సేవకులు, జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. తొట్టంబేడు మండల పరిధిలో 15 గ్రామాల్లో 525 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ నివేదికలు చెబుతున్నాయన్నారు. మండలంలోని కాసరం, రాంబట్లపల్లె, పూడి, పొయ్య, పెద్దకన్నలి, పెద్దకనపర్తి, బోనుపల్లె, కొత్త కండ్రిగ, కొణతనేరి, తంగేళ్లపాళెం, సాంబయ్య పాళెం తదితర గ్రామాల్లో పెద్ద మొత్తంలో వరి పంట దెబ్బతిందని కొన్ని గ్రామాల్లో పంట కోతకు వచ్చే దశలో పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయా రన్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో క్షుణ్ణంగా పరిశీలించి పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని ఆయన కోరారు. ఉపాధి హామీ ఏపీవో సుజాత రైతులు టార్పాల్ పట్టలు అందచేస్తామని హామీ ఇచ్చారన్నారు. రైతులు తమ పంట నష్టం వివరాలను అధికారు లకు తెలపాలని భరత్ రెడ్డి కోరారు.

వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని 12వ వార్డు సచివాలయ పరిధిలో ముంపు ప్రాంతాన్ని శనివారం ఆంధ్రప్రదేశ్ కమిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఆ వార్డులోని సవారీ గుంట ఇళ్ల మధ్యలో ఉన్న వర్షపు నీళ్ల వల్ల ఇబ్బంది పడుతున్నామంటూ స్థానికులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ సిబ్బంది త్వరగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కౌన్సిలర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ రామారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోట : తుపానుతో కర్లపూడి గ్రామంలోని సొనమాల దిబ్బ గిరిజన కాలనీ, పలు గిరిజన కాలనీలు,దళితవాడ లో మొత్తం ఉధృతంగా వరదనీరు చేరి ఊరే పెద్ద చెరువులా మారినా ఇటువైపు అధికారులెవ్వరూ కన్నెత్తి చూడక పోవడం గ్రామస్తులు అందరకి ఆశ్చర్యకరంగా మారింది. ఈ సమయంలో ఆ గ్రామస్తును సన్నారెడ్డి చెంచురాఘవ రెడ్డి భోజనాలు అందించారు. పలువురు గిరిజన కుటుంబాలకు తాను అండగా వున్నానని వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఆ గ్రామాన్ని వరద నీటి నుండి రక్షించాలని కోరారు.

ట్యాంకర్‌లతో తాగు నీటి సౌకర్యం

ప్రజాశక్తి-కోట : మిచాంగ్ తుపాను కారణంగా గత నాలుగు రోజుల నుండి తాగునీరు లేక అవస్థలు పడుతున్న కోట పట్టణం లోని నార్త్ గిరిజన కాలనీ వాసులకు శుక్రవారం ఉదయం గూడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ పాశం. సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కోట పట్టణంలోని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ విభాగ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట ఎంపిటిసి లు శంషాద్దిన్, దారా సురేష్, నియోజకవర్గ మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులు షేక్.నౌషాద్ , తల్లం.శ్రీనివాసులు తదితరుల సారధ్యంలో ట్యాంకర్ లతో నీటి ని సరఫరా చేశారు.

అన్న దానానికి విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి చెన్నైకి చెందిన కైలాస్ ట్రస్ట్ అధినేత రాజకుమార్ శనివారం రూ.68,800 విరాళంగా అందించారు. మరో రూ.5 వేలును గోశా లకు వితరణ చేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ పాలక మండల ఛైర్మన్ అంజురు తారక శ్రీనివాసులు అందించారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవారి దర్శనం చేయించారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: మండలంలోని బెల్లంమడుగు గ్రామానికి చెందిన శోభ(17) శనివారం అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తక్షణమే తవ్వకాలు ఆపండి!

- గ్రావెల్ తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు
- యంత్రాలను అడ్డగించి నిరసన
- చేసేదేమీ లేక వెనుదిరిగిన కాంట్రాక్టర్లు

ఆ గ్రామ సమీపంలోని గుట్ట వద్దకు భారీ యంత్రాలు, టిప్పర్లు అకస్మాత్తుగా వచ్చాయి. రోడ్డు కాంట్రాక్టర్లు ఏకంగా గుట్టను టార్గెట్ చేసి గ్రావెల్ తవ్వకాలకు పూనుకున్నారు. గమనించిన గ్రామస్తులు వెళ్లి అడ్డుకున్నారు. యంత్రాలను తీసుకొని వెళ్లాల్సిందేనని భీష్మించుకూర్చున్నారు. దీంతో చేసేదేమీ లేక కాంట్రాక్టరు తీసుకొచ్చిన యంత్రాలతో వెనుదిరిగారు. ప్రజాశక్తి-నగరి

అసలేం జరిగిందంటే..

నగరి మున్సిపాలిటీ పరిధిలోని సత్రవాడ వద్ద ఉన్న గుట్టను తొలచేందుకు శనివారం ఓ కాంట్రాక్టర్ భారీ యంత్రాలను తీసుకొచ్చి తవ్వకాలు మొదలు పెట్టాడు. గమనించిన స్థానికులు అక్కడకు చేరుకొని తవ్వకాలు ఆపాలని, అనుమతులు ఉన్నాయా అని కాంట్రాక్టర్ను నిలదీశారు. చిత్తూరు-తచ్చూరు జాతీయ రహదారి పనులకు గ్రావెల్ తీసుకెళుతున్నామని, రెవెన్యూ అధికారుల అనుమతులు ఉన్నాయని, అవి మీకు చూపించాల్సిన అవసరం లేదని ఒకింత బెదిరింపు దోరణితో కాంట్రాక్టర్ బదులిచ్చారు. ఇంతలోనే అక్కడున్న అంబేద్కర్ యువజన సంఘ నాయకులు ఒకరు స్థానిక వీఆర్‌వోకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. తమ వద్ద ఎవరూ అనుమతి పొందలేదని గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి సమాచారం లేదని చెప్పడంతో గ్రామస్తులు కాంట్రాక్టర తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా తవ్వడం కుదరదని, తమ గ్రామ పరిధిలో గుట్టను తవ్వి తరలించడానికి తాము ఒప్పుకోమని ఆ గ్రామస్తులు యంత్రాలకు అడ్డుగా భీష్మించుకూర్చున్నారు. వెనువెంటనే యంత్రాలకు స్థలాన్ని కాళీ చేయాలని నిరసనకు దిగారు. గ్రామస్తుల తిరుగుబాటుతో చేసేదేమీలేక ఆ కాంట్రాక్టరు తెచ్చిన యంత్రాలను, టిప్పర్లతో వెనుతిరిగారు.

భవిష్యత్తులో తవ్వకాలు జరిపినా ఊరుకోం..

ఈ సంఘటనపై అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సందీప్ మాట్లాడుతూ సమీపంలోని క్వారీలో నిత్యం భారీ పేలుళ్లు జరుగుతున్నాయన్నారు. దళితవాడ అతి సమీపంలో ఉండడంతో ఇళ్లకు పగుళ్లు ఏర్పడతాయని, గుట్ట అడ్డుగా ఉండడం వల్ల ప్రస్తుతం పెద్దగా పేలుళ్ల ప్రభావం లేదన్నారు. గుట్టను తొలగించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్లే తవ్వకాలు అడ్డుకున్నామని, అధికారులు దృష్టిలో ఉంచుకొని అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

రోడ్డంతా గుంతలు.. తప్పని వెతలు

ఎర్రగుంట్లపల్లి గ్రామస్తుల అవస్థలు వర్ణనాతీతం

ప్రజాశక్తి-పుంగనూరు: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని రోడ్లన్నీ దెడ్డతిని గుంతలు ఏర్పడ్డాయి. గ్రామీణ రోడ్లలో గుంతలు నిండి చెరువులు తలపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని నేతిగుంటపల్లి పంచాయతీ ఎర్రగుంట్ల పల్లి గ్రామంలో రోడ్డు దారుణంగా ఉందని అక్కడి ప్రజలు చెబుతున్నారు. నిత్యం రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండిపడుతున్నారు. రోడ్డంతా నీటి గుంతలు, బురదమయమై ప్రయాణం సాగక అవస్థలు పడుతున్నట్లు వాపోతున్నారు. ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురవుతున్నట్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీస అవసరాలకు రోడ్డుగుండా వెళ్లాలంటే తిప్పలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. అదేవిధంగా శాంతినగర్ నుంచి లక్కుంటుకు వెళ్లే మార్గంకూడా ఇదే పరిస్థితి అని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలకు రోడ్డు బాగుచేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ రికార్డులను భద్రపరచండి

-జడ్పీ సీఈఓ పి.ప్రభాకర రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ప్రభుత్వ రికార్డులను భద్రపరచడంలో అధికారులు అలసత్వం చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ పి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం జడ్పీ సీఈఓ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆఫీస్ లోని రికార్డు రూమ్ లో చెదలు పట్టి వున్న విలువైన రికార్డులు, ఫైల్స్ ను గమనించి, స్వయంగా పరిశీలించి,చెదలు పట్టి వున్న విలువైన రికార్డులను, ఫైల్స్ జాబితాను తయారు చేసి పంపాలని,మిగిలిన రికార్డులను ఫైల్స్ ను వెంటనే భద్రపరచాలని సంబంధిత సిబ్బందికి, ఎంపీపీ ఎన్.రెడ్డెప్పకు జడ్పీ సీఈఓ సూచించారు.

పాలకుల నిర్లక్ష్యం..ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పాలకుల నిర్లక్ష్యం కారణంగా మంగళం పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. బిటీఆర్ కాలనీ నుండి తిరుమల నగర్ ప్రధాన మార్గాన్ని కలుపుతూ ఇటీవలే నిర్మించిన సిసి రోడ్డుకు కల్వర్టు నిర్మించక పోవడంతో ఈ మార్గం మీదుగా రాక పోకలు సాగించే వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో కల్వర్టు నిర్మాణానికి టెండర్ దక్కించుకున్న గుత్తేదారుడు ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టలేదు. దీనిపై 'ప్రజాశక్తి' సంబంధిత ఏఇని వివరణ కోరుతున్నా అధికారి 'అదిగో చేద్దాం...ఇదిగో ప్రారం భిసా్తం...!' అంటున్నారే తప్ప పనులు చేయించిన పాపాన పోలేదు. పాలకుల నిర్లక్ష్యం...అధికారుల పరిహాసం ప్రజల పాలిట శాపంగా మారింది. మిగ్‌జాం తుపాను కారణంగా కురిసిన వర్షాలకు నీటి ఉధృతి పెరిగి రోడ్డు మీదకు రావడంతో రోడ్డు కొట్టుకపోయింది. పెద్దరాళ్లు రోడ్డుపై నిలిచిపోయాయి. అటుగా పంచాయతీ పాలకులు రాకపోకలు సాగిస్తున్నారే గాని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై ఆలోచించిన పాపాన పోలేదు. ఎవ్వరూ పట్టి ంచుకోకపోవడంతో సమీప ప్రయివేటు పాఠశాల నిర్వాహకులు వారి సొంత నిధులతో మట్టిని వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కల్వర్లు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అభివృద్ధికి, అవినీతికి మధ్య యుద్ధం: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధికి, ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేస్తున్న అవినీతికి మధ్య యుద్ధం జరుగుతోందని, ప్రజలు అభివృద్ధికి మారుపేరైన బొజ్జల కుటుంబం వైపే నిలబడాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి పిలుపు నిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె 34వ వార్డులో పర్యటించారు. వార్డులో కనీస మౌలిక వసతులకు నోచుకోలేదని ప్రజలు ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. 2024 ఎన్నికల్లో బొజ్జల సుధీర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే గోపాలన్న పాలనను తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. విజయ్ కుమార్ నాయుడు, కంఠా రమేష్, చెంచయ్య నాయుడు, గన్నవరం హరిబాబు పాల్గొన్నారు.

అన్న దానానికి విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి చెన్నైకి చెందిన కైలాస్ ట్రస్ట్ అధినేత రాజకుమార్ శనివారం రూ.68,800 విరాళంగా అందించారు. మరో రూ.5 వేలును గోశా లకు వితరణ చేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ పాలక మండల ఛైర్మన్ అంజురు తారక శ్రీనివాసులు అందించారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవారి దర్శనం చేయించారు.

ఉమ్మడి ప్రజా ప్రభుత్వం స్థాపిస్తాం..

జనసేన జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమనీ, జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపిస్తామని జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను తెలంగాణలో పోటీ చేసిన బర్రెలక్కతో పోల్చి వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు ఆలోచించవలసింది జనసేన తెలంగాణ ఎన్నికల ఫలితాల గురించి కాదనీ, మిచౌంగ్ తుపాను వల్ల నష్ట పోయిన రైతుల గురించి అని చురక లంటించారు. జగనన్న వదిలిన బాణం అంటూ 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన షర్మిల కాంగ్రెస్ గూటికి చేరిందనీ, వైసీపీ తెలంగాణ నుంచి పారిపోయిందని విమర్శించారు. తెలంగాణ ఎన్నికల్లో తాము ఓడిపోయినా ముందుకెళతామన్నారు. అవినీతిపై గెలిచే వరకు యుద్ధం ఆగదని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం, గంగాధరనెల్లూరు: చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన శనివారం గంగాధరనెల్లూరు మండలం తూ గుండ్రం పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. మృతుని బంధువుల కథనం మేరకు.. ఆవలకొండ గ్రామానికి చెందిన అజార్ అబ్బాస్(28) శనివారం మధ్యాహ్నం తూగుండ్రం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపల గాలం పైనే ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో షాక్‌కు గురైయ్యాడు. అజార్‌అబ్బాస్ అక్కడికక్కడే మృతి చెందినట్లు అతని బంధువులు తెలిపారు.

లోక్ అదాలత్‌లో 402 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-నగరి: స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్అదాలత్‌లో 402 కేసులు వరిష్కారమైయ్యాయి. జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నేషనల్ లోకధాలత్‌లో సివిల్ మనీ కేసులు 3, సివిల్ టైటిల్ 3, ఐపీసీ కేసులు 14, ఎంసీ కేసులు 03, డీవీసీ ఒకటి, ఎస్‌టీసీ 1, సీసీ498ఎ కేసులు 7, ఎన్ఐ యాక్ట్ 4, ఎస్ఈబీ 18, బ్యాంకు కేసులు 48, సెకండ్ క్లాస్ కేసులు 294, అడ్మిషన్ కేసులు 6 పరిష్కారమయ్యాయి. రూ.1.39 కోట్లు రికవరి అయింది. ఏపీపీ రామసంతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యవాసం. న్యాయవాది ఎంజె జగదీష్, న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

12 నుంచి నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-నగరి: గ్రామీణ తపాల ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త నిరవధిక సమ్మెకు పోతున్నట్లు అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్(ఏఐజీడీఎస్‌యూ) పుత్తూరు సబ్‌డివిజన్ నాయకులు తెలిపారు. ఈనెల 12వ తేదీ మంగళవారం నుండి సమ్మెకు దిగుతున్నట్లు చెప్పారు. వారు మీడియాతో మాట్లాడుతూ 7వ వేతన కమిటీ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ఉద్యోగులకు న్యాయపరంగా అందాల్సిన ఫలాను ఇవ్వలేదన్నారు. తపాలా శాఖ ఉన్నతాధికారులు చర్చలతో కాలయాపన చేశారే తప్ప చేసింది లేదన్నారు. పలు దఫాలు ఉద్యోగ సంఘాలు తపాలా అధికారులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో నిరవదిక సమ్మెకు దిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. మంగళవారం నుండి దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవదిక సమ్మెలో పాల్గొని చట్టపరమైన కోరికలను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సివిల్ సర్వెంట్ హెూదా, 8 గంటల పనిభారం, అదనపు సర్వీసు ఇంక్రిమెంట్లు, 180 రోజులకు ఎర్న్ లీవు, కమలేష్ కమిటీ సిఫారసులో ఇప్పటి వరకు అమలు చేయని హామీల సాధ కోసం చేస్తున్న సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొని వియజవంతం చేయాలని ఏఐజీడిఎస్‌యూ నాయకులు నాగయ్య, మురళి. బాబునాయుడు, యుగంధర్, వెంకటరమణ, వెంకట్రావు తదితరులు పిలుపునిచ్చారు.

ఘనంగా తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి వసంతోత్సవాలు

ప్రజాశక్తి-గంగవరం: తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఘనంగా వసంతోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పద్యాలు, పాటలు, కళా నృత్యాలతో తెలుగు సాహితీ కళామందిరం వ్యవస్థాపకులు తులసినాథంనాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వివిధ రూపాల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ సేవలు అందించిన జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా సహాయ కార్యదర్శి వేలాయుధం చేసిన సేవలను గుర్తించి సన్మానించారు. తెలుగు తల్లి మొమెంటో బహుకరించారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-చౌడేపల్లి, పుంగనూరు: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ దాదేపల్లిలో ఈ నెల 12న ముస్లింలు నిర్వహించే గంధం అన్నదాన కార్యక్రమానికి బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ రూ.25వేలు విరాళంగా అందించారు. శనివారం ఈ మేరకు ఆయన నివాసంలో దాదేపల్లికి చెందిన గంధం అన్నదాన కార్యక్రమ నిర్వహణ ముస్లిం పెద్దలు నగదును అందుకున్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు లయన్స్‌క్లబ్ జోనల్ ఛైర్మన్ డాక్టర్ మహేష్ అన్నారు. శనివారం పీఈఎస్ అర్బన్ ఆసుపత్రి వద్ద కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కుప్పం పరిసర ప్రాంతాల నుంచి వృద్ధులు, దీర్ఘకాలిక కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో 106మంది పరీక్షలు చేయించుకోగా అందులో 22మందిని శస్త్ర చికిత్సకు సిఫార్సు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సత్యేంద్రశేఖర్, భాస్కర్, పిజి సెల్వం, సెంథిల్, శివ, లెనిన్, మతిన్, చరణ్, సుబ్రహ్మణ్యం, మణి, గిరిధర్ పాల్గొన్నారు.

సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించండి

- సీహెచ్‌సీ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-యాదమరి: సకాలంలో వ్యాధి నిరోదక టీకాలు అందించాలని యాదమరి సిహెచ్‌వో లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక సంతగేటు గ్రామంలో టీకాల నిర్వహణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాలను పూర్తిగా నిర్మూలించేందుకే గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. గర్భవతి నుండి కాన్పు తర్వాత చిన్నారికి ఐదు సంవత్సరాల వయసు వచ్చేంతవరకు టీకాలు వేయించాల్సి అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేసుకునే విధంగా గర్భవతులకు అవగాహన కల్పించా లన్నారు. కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త అపర్ణ శిల్ప, ఆశా కార్యకర్త రూబీ ఉన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రతి నెల9వ తేదీ తల్లి బిడ్డ క్షేమంగా ఉండేందుకు డాక్టర్లు పరిశీలిస్తారు. శనివారం మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న గర్భిణీలకు పౌష్టిక ఆహారం ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయచంద్ర మాట్లాడుతూ తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకొని డాక్టర్ సలహాల మేరకు గర్భవతులు నడుచుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉండే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ప్రతినెలా జరగబోయే పరీక్షల్లో భాగంగా రక్తహీనత బీపీ షుగర్ పరిచర్య నిర్వహించి తగిన చర్యలు తీసుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయచంద్ర, ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు, సిహెచ్ఓ అనూరాధ, సావిత్రి పాల్గొన్నారు.

SALE NOTICE UNDER
ORDER 21 RULE 64 OF CPC
IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.E.P.NO.140 of 2022
O.S.No. 890 of 2021
Between:
A.Imran Khan ...Decree-Holder
And:
A.Shanmugam and another ...Judgement Debtor
NOTICE TO J.Drs
To
1.A.Shanmugam, S/o P.K. Armugam, Hindu aged about 33 years,
2.Bharathi W/o A.Shanmugam, Hindu aged about 30 years,
Both are residing at D.No.21-439, Indira Nagar,Sugar Factory Back side, Chittoor Town and District.
Sir, Please take notice that the Decree Holder filed the above E.P.has against the J.Dr you and for determine the terms of the sale advertisement are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the E.P or who shall be accompanied by some other person able to answer all such questions on **12th day of December,2023 at 10-30 o'clock** on the that day all the documents upon which you intend to rely in support of defence.
In defaults of your appearance on the day before mentioned EP will be heard and determined in your absence.
Hearing Date : 12-12-2023
Sd/-V.AMJAD ALI
Advocate,Chittoor